Literacy for a Billion

Movie: Okato Number Kurrodu
Year: 2004

Song: Enni Janmalettinaa..
Lyricist: Chandra Bose

ఎన్ని జన్మలెత్తిన
ఆడదిగా పుట్టాలని
అందంగా పెరగాలని
చిట్టిగౌను వయసు లోంచి
చీరలోకి రావాలని

పెళ్ళంటూ చేసుకుంటే
నిన్నే నిన్నే నిన్నే
నిన్నే చేసుకోవాలని
అన్నీ అన్నీ అన్నీ
అన్నీ ఇచ్చుకోవాలనీ
ఆశ ఆశ
ఆశ ఆశ
పిచ్చి ఆశ

ఎన్ని జన్మ లెత్తిన
మగవాడై పుట్టాలని
ఎసాలే పెంచాలని
పొట్టి లాగు వయసు దాటి
ప్యాంటు నేను తొడగాలని
పెళ్ళంటూ చేసుకుంటే
నిన్నే నిన్నే నిన్నే
నిన్నే చేసుకోవాలనీ
అన్నీ అన్నీ అన్నీ
అన్నీ పుచ్చుకోవాలనీ

ఆశ ఆశ
ఆశ ఆశ
చచ్చే ఆశ

నిన్నంటూ చూసాక

మాటాడే ఆశ
మాటల్ని కలిపాక
మనసిచ్చే ఆశ

ఇద్దరికీ ప్రేమన్నది
కలవాలని ఆశ
పెద్దలకీ మనసంగతి
తెలియాలని ఆశ

పెద్దలకీ తెలిసాక
పెళ్ళంటూ కుదిరాక

తాళంటూ బిగిసాక
గోలంతా ముగిసాక

పలహారం తిన్నాక
పడకింటికి చేరాక

తలుపుల్ని మూసాక
తలగడని సర్దాక

బెడ్ లైటే ఆర్పాక
వడ్డాణం ప్పాకా

దగ్గరగా జరిగాకా
బిగ్గరగా

చెప్పా
ఆశ ఆశ

ఆశ దోశా

Literacy for a Billion

దోచే ఆశ
గోడలకీ మనగొడవలు
తెలియెద్దని ఆశ
మంచం మనముచ్చట్లని
చూడోద్దని ఆశ
పడకింట్లో పెనవేతలు
ఆపాలని ఆశ
డాబాపై దోబూచులు
ఆడాలని ఆశ
డాబాపైకెక్కాక
దాహాలే పెరిగాక
వెన్నెల్లో తడిసాక
వెచ్చంగా మరిగాక
ముద్దుల్లో మునిగాక
మునుముందికి వెళ్ళాక
గుణకారం చేసాక
ఘనకార్యం జరిగాక
అది కాస్తా తెలిసాక
ఆనందం ఎగిసాక
మరి కాస్తా అడిగాక
అడిగాకా
చెప్పా

ఆశ ఆశ
ఆశ దోశ
తీర్చే ఆశా
ఎన్ని జన్మలెత్తిన
ఆడదిగా పుట్టాలని
మగవాడై పుట్టాలని
చిట్టి గౌను వయసు లోంచి
చీరలోకి రావాలని
ప్యాంటు నేను తొడగాలని
పెళ్ళంటూ చేసుకుంటే
నిన్నే నిన్నే నిన్నే
నిన్నే చేసుకోవాలని
అన్నీ అన్నీ అన్నీ
అన్నీ ఇచ్చుకోవాలనీ
ఆశ ఆశ
ఆశ ఆశ
పిచ్చి ఆశ
పిచ్చి ఆశ
చచ్చే ఆశ
ఆశ ఆశ
ఆశ ఆశ

Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.

PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.